జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 15, మే 2025

www.prajajyothinews.com




## చండూర్ లో పోలీస్ డివిజన్ ఏర్పాటు చేయాలి

- గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ కు ఎఫ్ఐఆర్ అథారిటీ ఇవ్వాలి
- డీజీపీని కోరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





## నేడే పోచంపల్లికి ప్రపంచ

# సుందరిమణులు రాక

- పోచంపల్లిలో ఏర్పాట్లు సర్వం సిద్ధం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం, అధికార యంత్రాంగం



భూదాన్ పోచంపల్లి, మే 14 (ప్రజాజ్యోతి)నేడు సాయంత్రం ప్రపంచ సుందరి మణులు భూదాన్ పోచంపల్లిలోని టూరిజం పార్క్ చేనేత వస్త్ర పరిశ్రమ మ్యూజియంను తిలకించేందుకు పర్యటించనున్న నేపథ్యంలో బుధవారం రోజున ఏర్పాట్లను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆర్ట్ గ్యాలరీ సంచాలకులు డాక్టర్ లక్ష్మి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు డిసిపి ఆకాంక్ష్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆఫ్రికన్ దేశాలకు చెందిన 25 మంది సుందరిమణుల పోటీదారులు రానున్నారు. ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో గుర్తింపు

## నిఖార్సైన కార్యకర్తలకే

# పదవులు

- ఎమ్మెల్యే మురళీ నాయక్



తుంగతుర్తి, మే 14,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నిఖార్సైన కార్యకర్తలకే పదవులు వస్తాయని టీపీసీసీ పరిశీలకుడు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకే పదవులు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, మండల శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్షులు పదవుల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని

## విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ప్రజలకు మెరుగైన సేవలు అందించిన గ్రామ పోలీసు అధికారులను అభినందించి రివార్డ్ అందజేత జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



## సబ్ డివిజన్ తరపున ఉత్తమ్ విపివోగా బి.హనుమ నాయక్




## రాజీవ్ యువ వికాసంలో సిబిల్ స్కోర్ చూస్తారనటం అవాస్తవం

- అభ్యర్థులు తప్పుడు ప్రచారాలు నమ్మకండి
- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



## సీ బి ఎస్సీ ఫలితాల్లో యాదాద్రి జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన జీనియస్ విద్యార్థులకు సన్మానం





**భువనగిరి,మే 14 (ప్రజాజ్యోతి)** మంగళవారం సీబీఎస్ఈ బోర్డు ప్రకటించిన పదవ తరగతి,వార్షిక ఫలితాలలో స్థానిక జీనియస్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి తమ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా బుధవారం 10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,పాఠశాల ఆవరణంలో జాగృతి విద్య సంస్థ ల చైర్మన్ వారికి డాక్టర్ బి,సూర్య నారాయణ రెడ్డి,పడాల శ్రీనివాస్,డైరెక్టర్ తోట శ్రీధర్ వారిని శాలువాతో సన్మానించి జ్ఞాపికలు బహుకరించి అభినం దించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి వరస విజయాలతో,ముందుకు సాగుతూ జిల్లాలో ఉత్తమ విద్యా సంస్థగా జీనియస్ పాఠశాల,నిలిచింది. అనడానికి మా విద్యార్థుల ఫలితాలే నిదర్శనం అన్నారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మా సంస్థలో అన్ని వసతులను సమ కూరుస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత పీటి,శ్రీకాంత్ కృష్ణ కుమార్, ఉపాధ్యాయులు సి హెచ్, విజయ లావణ్య కీర్తి రాజేశ్వరి సౌజన్య,మరియుతల్లి దండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు ప్రతి రైతు తప్పనిసరి చేసుకోవాలి

### కే.వి.కే-గడ్డిపల్లి శాస్త్రవేత్త అరిగెల కిరణ్



**పెన్ పహాడ్ మండలం మే 14 (ప్రజా జ్యోతి):** మండలంలోని ఎల్లపు కుంట తండాలో బుధవారం రోజున భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి అని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అదిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చుని. భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చుని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి కే.వి.కే-గడ్డిపల్లి కి పంపించినట్లు అయితే రైతులకు భూసార పరీక్ష చేసి భూఆరోగ్య పత్రాలు అందజేసామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానానికి 7893989055 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే యంగ్ ప్రొఫెషనల్ జి.సంతోష్ సిబ్బంది బచ్చు వెంకటేశ్వర్లు, రైతులు బి. సైదా, జి. వెంకన్న, జి.సుధాకర్, జి. భీమ్లా, జి.పద్మ , బి.సోమ్లా మరియు బి.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు

### రాంగ్ రూట్ ప్రయాణం ప్రమాదాకారం ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్




**కోదాడ టౌన్, మే 14 (ప్రజా జ్యోతి):** రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. కోదాడ పట్టణంలోని స్థాని క వ్యవసాయ మార్కెట్ సమీపంలో వాహన చోదకులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు పలు వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బ ందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని తెలిపారు. ం మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బైకులకు సైలెన్సర్లు తీసేసి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట సిబ్బంది ఆటో డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ ను ఢీ కొట్టిన బొలెరొ ఒకరు మృతి,మరొకరికి తీవ్ర గాయాలు





**మాడుగులపల్లి, మే 14, (ప్రజాజ్యోతి ):** మండల కేంద్రమైన మాడుగులపల్లి శివారులో నార్కెట్ పల్లి - అద్దంకి రాష్ట్ర రహదారి పై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు వెళుతున్న ట్రాక్టర్ ను,బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొట్టడం తో నల్లగంతుల రామయ్య(55) మృతి చెందగా, గంధం వీరయ్య (45) కు తీవ్ర గాయాలు అయ్యాయి చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి నట్లు ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన 8 మంది చేపలు పట్టేందుకు ట్రాక్టర్ పై వెళుతున్న క్రమంలో మాడుగులపల్లి గ్రామ శివారులో ని నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి పై భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో, బొలెరో వాహనం, ట్రాక్టర్ మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన 8 మంది ట్రాక్టర్ పై చేపలు పట్టేందుకు వెళుతున్న క్రమంలో బొలెరో ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో ట్రాక్టర్ తిరగబడటంతో అందులో ప్రయాణిస్తున్న రామయ్య తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన వారికి గాయాలయ్యాయి. వారిలో తీవ్రంగా గాయపడిన వీరయ్యను చికిత్స నిమిత్తం నల్లగొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. రామయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు మృతుని భార్య నల్లగంతుల నాగమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు

# సోమవారిగూడెంలో తీరిన లోఓల్టేజి సమస్య

### -స్థానిక నాయకుడు కృషితో సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



**నిడమనూరు, మే14(ప్రజాజ్యోతి):** సోమవారిగూడెం 25కేవి సింగిల్ పేస్ ట్రాన్స్ ఫార్మర్ ను నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ప్రారంభించారు . ఈసందర్భంగా నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం మాట్లాడుతూ సోమవారిగూడెంలో గత కొద్దిరోజులుగా ఓల్టేజి సమస్య ఉండడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకుడు చెరక శ్రీను ప్రోత్సాహంతో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డికు తెలియపరచడంతో సోమవారిగూడెంలో ఓల్టేజి సమస్య పరిష్కారించాలని కోరిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిహలియ విద్యుత్ ఏడి ,నిడమనూరుఏఈలతో మాట్లాడి వెంటనే సోమవారిగూడెంలో తక్షణమే 25కేవి సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసి సోమవారిగూడెంలో ఓల్టేజి సమస్య పరిష్కారించాలని సూచించారు. మంగళవారం నిడమానూరు విద్యుత్ ఏఈ 25కేవిసింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేశారు .బుధవారం సోమవారిగూడెం గ్రామంలో లో ఓల్టేజి సమస్య ఉన్న కాలనీలో 25కేవి సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు . అదేవిధంగా నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం,స్థానిక నాయకులతో కలిసి 25కేవి సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభించడంతో స్థానిక ప్రజలు,కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ నాయకులు వల్లభ రెడ్డి, మేరెడ్డి వేంకట్ బాబు, కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగిశివమారయ్య , నర్సింగ్ విజయ్ ,మేరెడ్డిపురుషోతం రెడ్డి ,మేరెడ్డి జైపాల్ రెడ్డి ,చెరక శ్రీను, బస్సపా ,అంజయ్య, పి రామలింగయ్య ,కే రాజు, రమేష్ ,స్వామి, శరత్ ,రామలింగయ్య ,మ హేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి..

### - మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి



**హాలియా,మే14(ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. బుధవారం హాలియాలో తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. లాభ ప్రేక్ష లేకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం యాజమాన్యం జావా రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,బుసిరెడ్డి పాండురంగా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపి మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి,హాస్పిటల్ డాక్టర్ సంతోష్ రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ మల్లు కృష్ణారెడ్డి,కాకునూరి నారాయణ గౌడ్,వెంపటి శ్రీనివాస్, రాజా రమేష్ యాదవ్,జలపాటి రాఘవేందర్,మల్లు రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ సీఎల్పీ నేత



**హాలియా,మే14(ప్రజా జ్యోతి) :** హాలియా పట్టణంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో జరిగిన గోర్ల సైదులు - సంధ్య ల కుమార్తెలు ప్రవస్తి సహస్ర ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి బుధవారం ముఖ్యఅతిదులుగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మాజి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,పిల్లి ఆంజనేయులు,గోర్ల ఈదయ్య, బూడిద గోవిందు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిఖార్సైన కార్యకర్తలకే పదవులు: ఎమ్మెల్యే మురళీ నాయక్



**తుంగతుర్తి, మే 14,(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నిఖార్సైన కార్యకర్తలకే పదవులు వస్తాయని టీపీసీసీ పరిశీలకుడు, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకే పదవులు అందించడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, మండల శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్షులు పదవుల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీలో 2017 సంవత్సరం కన్నా ముందున్న వారు, ఎన్నికల్లో గెలుపు కోసం పోరాడిన వారు అర్హులవుతారని తెలిపారు.

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే సామేలు**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. త్యాగాల చరిత్ర కాంగ్రెస్ పార్టీకే ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజాయితీగా పనిచేసే వారికి తగిన అవకాశాలు కల్పించడం నాయకత్వం బాధ్యత అని, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ అబ్జర్వర్ శత్రురావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# భూములను కాపాడడానికే "భూ భారతి" చట్టం

**- సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్.... పాలకుర్తి శ్రీకాంత్**



**తుంగతుర్తి, మే 14, (ప్రజా జ్యోతి):** రైతుల వ్యవసాయ భూములను రక్షించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా భూభారతి చట్టం రూపొందించిందని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సాంస్కృతిక సారథి టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. బుధవారం తిరుమలగిరి మండలం పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో భూ భారతి. చట్టంపై ప్రజలకు కళాజాత ద్వారా అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు చేసుకోవడానికి గతంలో పోర్టల్ లో 33 మాడ్యూళ్ళు ఉండేవి. అని అయితే భూ భారతిలో ఈ విధానాన్ని సులభతరం చేసి మాడ్యూల్ల సంఖ్యను 33 నుంచి ఆరుకు కుదించారు అని అన్నారు. ఈ నూతన చట్టం ప్రకారం మ్యూటేషన్ కు మ్యాపు తప్పనిసరిగా ఉంటుంది అని వారసత్వ భూముల విషయంలో తప్పులు కు ఆస్కారం లేదని క్షేత్రస్థాయి విచారణ తర్వాతే ప్రక్రియ ముందుకు సాగుతుంది అని అన్నారు అధికారులు నిర్ణీత కాలంలో విచారణ చేసి తరువాతనే పాస్ పుస్తకాలు. జారీ అవుతాయని అన్నారు ఈ ఏడాది జనవరి 9న రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ యాక్ట్ (ఆర్ ఓ ఆర్) 2025 భూభారత చట్ట రూపు దాల్చిందని భూభారతిలో ఎక్కడి నుంచైనా భూముల వివరాలను చూసుకునేలా డిస్ ప్లే చేస్తారు అని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో రెండంచెల అప్పిల్ వ్యవస్థ ఏర్పాటు కానుంది. 11 కాలములతో కొత్త పహానిని ఏర్పాటు చేయనున్నారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలపై గంజాయి డ్రగ్స్ నిర్మూలనపై కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి. పోతరాజు శిరీష, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీజీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాల్లో యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించిన జాగృతి కళాశాల విద్యార్థిని





**భువనగిరి,మే 14 (ప్రజాజ్యోతి)** ఎంజీ,యూనివర్సిటీ నిన్న ప్రకటించిన పీజీ( ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ )ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో 9.91 జిపిఏ,మార్కులతో నారా భానుశ్రీ,యూనివర్సిటీఫస్ట్ ర్యాంక్ సాధించి మరొక మారు జాగృతి సత్తా చాటారు. ఈ ఫలితాలలో,సంద్ర జయంతి 9.73,గడ్డంశివప్రసాద్ 9.55, చిలుకూరి భావన9.45, మట్ట అనూష,9.45,నిమ్మని మానస 9.45 వంటి అత్యుత్తమజి పి ఎ,మార్కులు సాధించారు. వీరితోపాటు తొమ్మిది,మంది విద్యార్థులు 9 కంటే ఎక్కువ జి పి ఎ లు సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థుల ఉద్దేశించి జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి,సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించడం జాగృతి కళాశాలకు ఒక మంచి సాంప్రదాయంగా మారిందని తెలియజేశారు. డిగ్రీలోనే కాకుండా పీజీలో కూడా విద్యార్థులను యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ వంతులుగా తయారు చేయడంలో జాగృతి అధ్యా పకుల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. ఈ కార్య క్రమంలో కళాశాల చైర్మన్ కె బాల కృష్ణారెడ్డి,కళాశాల కరెస్పాండెంట్ ఎస్ మల్లేశం డైరెక్టర్ డా.కె నాగేందర్ వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి అకాడమిక్ మిక్ కోఆర్డినేటర్ నవీన్,పీజీ హెచ్ ఓ డి,ఎల్మా రెడ్డి,పీజీ ఇంచార్జ్ బి,సుధా మరియు,ఇతర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు గోల్డ్ మెడల్ మరియు మోమెంటో శాలువాలతో,ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియ జేశారు.

# బస్సు సౌకర్యం కల్పించాలి

**మునగాల మే 14 (ప్రజా జ్యోతి):-** కోదాడ డిపో నుండి మునగాల మండల కేంద్రము మీదుగా గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి ,వెలిదండ , కీతవారి గూడెం మరియు హుజూర్నగర్ వరకు బస్సు సౌకర్యం లేక నాలుగు మండలాల ,రైతులు, ప్రజలు ,వృద్ధులు, వికలాంగులు విద్యార్థినీ, విద్యార్థులు వ్యాపారస్తులు, చాలా తీవ్రమైన ఇబ్బంది గురివుతున్నారు. జూన్ నెలలో కాలేజీలు ,స్కూల్స్ ,ఉన్నందున విద్యార్థిని, విద్యార్థులకు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే గారికి విన్నవించడం జరిగింది. కావాలా తక్షణమే రెగ్యులర్ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు గారికి కొక్కిరేణి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ కోదాడ టౌన్ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, గ్రామశాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు, నందిగామ సైదులు, రేఖ లింగయ్య పాల్గొన్నారు..



# ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..!

**బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు**

**- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి**



**మిర్యాలగూడ, మే 14,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్, హ్యాండ్ బాల్, ఇతర క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేందుకు వేసవి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ వి ఆర్ యూత్ ఆర్గనైజేషన్లో ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు ఇళ్లలో, పాఠశాలల్లో ఆడుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దీంతో పిల్లలు సెల్ ఫోన్ కు అలవాటు పడుతున్నారన్నారు. క్రీడలు లేక శారీరక మానసిక ఎదుగుదల లోపించి, ప్రతి చిన్న సమస్య తట్టుకోలేకుండా ఉన్నారన్నారు. క్రీడల వలన దేహదారుఢ్యం తోపాటు, మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అందుకనే క్రీడలను పెంపొందించేందుకు ఉచిత వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో శిక్షణతో పాటు ప్రతిరోజు పిల్లలకు పండ్లు,పోషకాహారాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్, మేడ మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవి నాయక్, పిఈటి వెంకటేశ్వర్లు, సేవాదళ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆడోత్ అశోక్, వాలీబాల్ కోచ్ లు నాగరాజు, గడ గోజు అశోక్, ఉపాధ్యాయులు కృష్ణ కాంత్, వెంకన్న,జగన్ నాయక్,వడ్డే రాజు, జవహర్ నాయక్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్థులు పౌష్టికాహారం తీసుకోవాలి



**తుంగతుర్తి, మే 14,(ప్రజా జ్యోతి):** క్షయ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలని,ప్రభుత్వం అందించే పోషకాహార కిట్లను వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మండల వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు. బుధవారం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నారం,తుంగతుర్తి,వెంపటి, సంగెం,గొట్టిపర్తి,వెలుగుపల్లి గ్రామాలలో మొత్తం 22 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల ను అందజేసి వాటి ఉపయోగాలను తెలిపారు. ఈ మేరకు క్షయ వ్యాధిగ్ర స్తులు ప్రతిరోజు చికిత్సలతో పాటు ఈఅదనపు పోషకాహార కిట్టును సద్వినియోగం చేస ుకొని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి పోషకాహార కిట్టులో 3 కిలోల గోధుమపిండి,1.5 కిలోల కందిపప్పు,250 మిల్లీ లీటర్ల నూనె,ఒక కేజీ పల్లీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రవికుమార్ అన్నారం సెక్రెటరీ దుండి రమేష్ హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, యాదగిరి,చారి ఏఎన్ఎంలు రజిత, నాగలక్ష్మి ఆశా కార్యకర్తలు పద్మ, రమ,మేరమ్మ,లీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్కు అంతరాయం

**మునగాల మే 14 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం గణపవరం ఫీడర్ లైన్ లో తగులుతున్న చెట్లను చెట్ల కొమ్మలను తొలగించే టందుకు గాను విలేజ్ మరియు అగ్రికల్చర్ పరిధిలో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్కు అంతరాయం కలుగుతుందని కావున ప్రజలందరూ సహకరించాలని మునగాల విద్యుత్ ఏఈ తెలిపారు.

## రాజీవ్ యువ వికాసంలో సిబిల్ స్కోర్ చూస్తారనటం అవాస్తవం

### - అభ్యర్థులు తప్పుడు ప్రచారాలు నమ్మకండి

### - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, మే 14, ( ప్రజాజ్యోతి ):** నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకంలో సిబిల్ స్కోర్ చూసి ఎంపిక చేస్తారంటూ కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ). బుధవారం స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ లోన్లు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో రాజీవ్ యువ వికాస పథకం రూపొందించిందన్నారు. ప్రభుత్వాన్ని బద్నామ్ చేసేందుకు ప్రతిపక్షాలు పనిగట్టుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇది కరెక్ట్ కాదన్నారు. రాజకీయాల కోసం యువత జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా వేగంగా జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండో తేదీ నుంచి నియోజకవర్గాల వారీగా శాంక్షన్ లెటర్లు (మంజూరీ ఉత్తర్వులు )పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తప్పుడు ప్రచారాలు నమ్మి అభ్యర్థులు దిగాలు పడొద్దని, ధైర్యంగా ఉండాలని కోరారు.

## పల్లెలకు బస్సు మార్గం లేక ప్రజల ఇబ్బందులు

### - బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజల ఎదురుచూపు

**మునగాల మే 14(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కోదాడ డిపో నుండి మునగాల మండలం పట్టణం మీదుగా గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి, వెలిదండ, కితవారిగూడెం నుండి హుజూర్నగర్ వరకు బస్సు సౌకర్యం లేక నాలుగు మండలాల రైతులు, ప్రజలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థిని విద్యార్థులు, వ్యాపారస్తులు, తదితరులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జూన్ నెలలో విద్యాసంస్థలు ప్రారంభం కానున్నాయి. ఈ విషయం స్థానిక ఆయా గ్రామాల ప్రజలు స్థానిక ఎమ్మెల్యే కి వినతి పత్రం ద్వారా తెలిపారు. తక్షణమే రెగ్యులర్ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ కోదాడ డిపో మేనేజర్ శ్రీనివాస్ రావుకు కొక్కిరేణి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోదాడ టౌన్ పార్టీ కార్యదర్శి మిట్ట గడుపుల ముత్యాలు, మండల, గ్రామ కార్యదర్శులు నందిగామ సైదులు, రేఖ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్ మన చేతిలో ఉంది.



**నాగారం మే14 ప్రజా జ్యోతి.** పిల్లల బంగారు భవిష్యత్ వారి తల్లిదండ్రుల చేతిలో ఉందని నాగారం సర్కిల్ సీఐ రఘువీర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో జిల్లా ఏస్పీ పెద్దపల్లి నరసింహ ఆదేశాల మేరకు 'ప్రజా భరోసా' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా యువత గంజాయి, బెట్టింగ్స్ భారిన పడకుండా ఉండాలని అం దుకు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే పలు చట్టాలపై అవగాహనా పెంచుకోవాలని, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ చదువులో పుస్తకాలపై ఆశక్తి పెం

# అర్హులందరికి రాజీవ్ యువ వికాసం రుణాలు మంజూరు చేయాలి

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా...



**మునగాల మే 14 (ప్రజా జ్యోతి):-** రాజీవ్ యువ వికాసం సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి రుణాలు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణాల మంజూరు కోసం విధించిన నిబంధనలను వెంటనే విరమించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనేక షరతులు విధించి రుణ లబ్దిదారుల సంఖ్యను తగ్గించడానికి అధికారులు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని లేని పక్షంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభసభ్యుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో దరఖాస్తు దారులకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరు కోసం క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిబిల్) ను ప్రమాణికంగా చూడొద్దని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాల మంజూరు విషయంలో సిబిల్ ఉంటేనే రుణాలు వస్తాయని, లేకపోతే రుణాలు రావని రాష్ట్రంలోని జిల్లాల అధికారులు అంటున్నారని, దీంతో యువత తీవ్ర అందోళనకు గురవుతోందన్నారు. ఇటు ఉద్యోగాలు రాక, అటు స్వయం ఉపాధి కోసం రుణాలు అందక యువశక్తి నిర్వీర్యమయ్యే అవకాశం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సిబిల్ చాలా తక్కువగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు న్యాయం జరుగుతుందన్న ఆశతో యువత ఉండేదని, ఇప్పుడు ఇలాంటి కఠినతరమైన నిబంధనలు పెట్టి యువత భవిష్యత్తును అందకారంలోకి నెట్టి వేస్తోందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు సబ్సిడీ కింద రుణాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీని బడ్జెట్ ను రూ. 6వేల కోట్ల నుంచి రూ. 15వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. రుణాల మంజూరులో స్థానిక ఎమ్మెల్యే, రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సెలక్షన్ ప్రాసెస్ లో బ్యాంకుల జోక్యం లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మిషన్ వాత్సల్య శిశువుల స్వీకరణ కేంద్రం ప్రారంభం

### - బాలల సంక్షేమ సమితి సభ్యులు ఈద భాస్కర్



**మర్రిగూడ, మే, 14(ప్రజాజ్యోతి):** మండలంలోని మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా బుధవారం మర్రిగూడ సి హెచ్సి ఆసుపత్రి లో శిశువుల స్వీకరణ కేంద్రాన్ని బాలల సంక్షేమ సమితి సభ్యులు ఈద భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చింతపల్లి సిడిపిఓ సక్కుబాయి, సారధ్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బాలల సంక్షేమ సమితి సభ్యులు ఈద భాస్కర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో తల్లిదండ్రులకు మరియు వారికి జన్మించిన శిశువులను చెట్ల పొదలలో, మురికి కాలువలో వదిలి వేయబడ్డ చాలామంది చిన్నారుల ప్రాణాలు పోతున్న సంఘటనలు బాధాకరం దానితో పాటు దత్తత పేరుతో చిన్నారుల అక్రమ రవాణా లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నందున కేంద్ర ప్రభుత్వం ద్వారా మిషన్ వాత్సల్య కార్యక్రమము నుండి, వదిలివేయబడ్డ చిన్నారుల కోసం ఉయ్యాల కార్యక్రమము ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం చింతపల్లి సిడిపిఓ సక్కుబాయి మాట్లాడుతూ ఉయ్యాలలో వదిలివేయబడ్డ చిన్నారులను ఐసిడిఎస్ మరియు ఐసిపిఎస్ ద్వారా నల్గొండ కేంద్రంలో ఉన్నటువంటి శిశు గృహకు తరలించి అక్కడ చట్టబద్ధంగా పిల్లలు లేని తల్లిదండ్రులకు దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం, ఆసుపత్రి సూపర్డెంట్ శంకర్ నాయక్, శాలిని ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద మరియు సిబ్బంది ఐ సి పి ఎస్ తేజస్విని, రేవతి ,రాము మండల వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### ప్రజలకు మెరుగైన సేవలు అందించిన గ్రామ పోలీసు అధికారులను అభినందించి రివార్డ్ అందజేత

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ మే 14(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం జరిగేలా గ్రామ పోలీసు అధికారులు పని చేయాలన్నారు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పోలీసు అధికారులతో నిర్వహించిన జూమ్ మీటింగ్ సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పోలీసు అధికారులు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రతి రోజు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యల పట్ల పై అధికారులకు తెలియజేస్తూ సత్వర పరిష్కార దిశగా కృషి చేయాలనీ అన్నారు. ప్రజలకు మరియు పోలీసులకు మధ్య సత్స%శీ%బంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని తెలిపారు. ఇందుకుగాను గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానుమనితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలతో సంచారాన్ని సేకరించాలని అప్పుడే గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు సైబర్ నేరాలు, అక్రమ బెట్టింగ్, గేమింగ్ యాప్స్, కలుగు అ- నర్థాలపై మరియు గ్రామాలలో దొంగతనాలు, జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం, రోడ్డు ప్రమాదాలు, యువత చెడు వ్యసనాలు డ్రగ్స్ కి అలవాటు పడకుండా వాటి ద్వారా జరిగే అనర్థాల పై అవగాహన, నేర నియంత్రణ, ఇతర అంశాల మీద అవగాహన కల్పించినందుకు గాను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏడుగురు గ్రామ పోలీస్ అధికారులను అభినందించి రివార్డ్ అందజేయడం జరిగింది.



# ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయవద్దు



**భువనగిరి,మే 14 (ప్రజాజ్యోతి)** ఎన్ ఎస్ యు ఐ యదాద్రి భువనగిరియాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎలాంటి,షరతులు లేకుండా విద్యార్థు లకు హాల్ టికెట్లు ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి కి,ఎన్ ఎస్ యు నాయకులు సురుపంగ చందు వినతి పత్రం అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా సురుపంగ చందు మాట్లా డుతూ సెమిస్టర్ రెగ్యులర్,బ్యాక్లాగ్ పరీక్షలకు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థు లను తీవ్ర ఆందోళ నలకు, ఇబ్బందులకు గురి చేస్తు న్నారని,కళాశాలలో చేర్చుకు నేటప్పుడు ఎలాంటి ఫీజులు ఉండవని కేవలం పరీక్ష ఫీజు మాత్రమే చెల్లించాలని చెప్పి నేడు అదనపు ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లుఇస్తామని విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని,హాల్ టికెట్లు ఎందుకు ఇవ్వరు అని విద్యార్థులు యాజమా న్యాలను,అడిగితే వారిపై అహంకారపు దూషణలకు పాల్పడుతు న్నారని,ప్రైవేటు డిగ్రీ కళాశాలలు తమ ఇష్టాను సారంగా వ్యవహ రిస్తూ విద్యార్థుల దగ్గర నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనివలన పేద విద్యార్థులు డిగ్రీ పరీక్షలకు దూరం అవుతున్నారని,వీటిపై అధికారులు దృష్టి సారించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని ఎన్ ఎస్ యు పక్షాన కోరడం జరిగింది.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 వేలు ఇవ్వాలి

**-సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ**



**చండూరు మే 14 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ అన్నారు. చండూరు మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులతో కలిసి ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మిక వర్గం రైతాంగం పెద్ద ఎత్తున సిద్ధం కావాలని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టు విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర 2 పిఆర్ సి లో కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఆయన అన్నారు. మున్సిపల్ శాఖలో వివిధ భాగాల్లో పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తి నైపుణ్యం గుర్తించి జవాన్లుగా, శానిటరీ ఇన్స్పెక్టర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్ కల్పించాలని ఆయన అన్నారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కోడ్ ల ను రద్దు చేయాలని ఈనెల 20న దేశవ్యాప్త సమ్మెకు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ చండూరు అధ్యక్షులు కత్తుల సైదులు, ఉపాధ్యక్షులు నల్లగంటి లింగస్వామి, బిపంగి నాగరాజు, కలమ్మ, అలివేలు, రవమ్మ, చంద్రమ్మ, రమేష్, రేణుక, ముత్తమ్మ, ఎల్లమ్మ, రజిత, బక్కమ్మ,యాదయ్య, చిన్న రాజు, పెద్ద వెంకన్న, కృష్ణయ్య, సుధాకర్,వెంకన్న, రాము, రామచంద్రం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చండూర్ లో పోలీస్ డివిజన్ ఏర్పాటు చేయాలి

**- గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ కు ఎఫ్ఐఆర్ అథారిటీ ఇవ్వాలి**

**- డీజీపీని కోరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**





**సంస్థాన్ నారాయణపురం, మే 14, (ప్రజాజ్యోతి) :** మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలంలో నూతనంగా పోలీస్ డివిజన్ ను (డి.ఎస్.పి) మంజూరు చేయాలని రాష్ట్ర డిజిపి జితేందర్ ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం చండూరు లో డిఎస్పీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డిజిపి జితేందర్ కు ఫోన్ చేసి కోరారు. చండూరులో రెవెన్యూ డివిజన్ ఉన్నదని, అదే స్థాయిలో పోలీస్ డివిజన్ కూడా ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన డీఎస్పీ ఇతర పోస్టులను మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు నూతనంగా గట్టుప్పల్ ను మండలంగా ఏర్పాటుచేసి మ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిందన్నారు. కానీ అక్కడ ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం ఇంకా ఇవ్వలేదన్నారు. వెంటనే పూర్తిస్థాయి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని డిజిపిని కోరారు. అన్ని మండల కేంద్రాలలో విద్యుత్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషరాఫ్ తో నిన్నటి రోజు సమావేశమయ్యానని అందుకు అనుగుణంగా పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మునుగోడు నుంచి దుబ్బ కాలువ గ్రామానికి వెళ్లే రోడ్డు ను వెంటనే పూర్తి చేయాలని పంచాయతీరాజ్ డిఇ, ఈ లను ఆదేశించారు.

# సమస్యలు ఆలకించి... తక్షణ పరిష్కారం చూపిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**- అన్నారంలో క్షేత్రస్థాయి పర్యటన**





**మిర్యాలగూడ,మే14, ( ప్రజాజ్యోతి ):** క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )సిద్ధమయ్యారు. ప్రజల వద్దకు వెళ్లారు. దీనిలో భాగంగాబుధవారం నియోజకవర్గం పరిధిలోని మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామంలో అధికారులతో కలిసి హాజరయ్యారు. గ్రామంలో పర్యటించారు.ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేసవిలో ముఖ్యంగా తాగునీరు, విద్యుత్తు కోతలు,తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామ సమస్యల ను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే నేరుగా గ్రామంలోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ, ఎంపీ ఓ మాతంగి రమేష్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్ పాల్గొన్నారు.

# మరమ్మత్తుల కోసం నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం



**మిర్యాలగూడ, మే 14,( ప్రజాజ్యోతి ):** మరమ్మత్తులు, చెట్ల తొలగింపు కారణంగా మే 15 గురువారం నాడు మిర్యాలగూడ మండలం లో పలు ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ బి. అమర్ సింగ్ బుధవారం తెలిపారు. వెంకటాద్రిపాలెం సబ్ స్టేషన్ నందు మరమ్మతు పనులు చేయుచున్నందున, వెంకటాద్రి పాలెం, ఇండస్ట్రియల్ ఏరియా, శ్రీనివాసనగర్, దుబ్బ తండ, తుంగపాడు , నల్లగట్టు తండ, లావుడి తండ, సామ్యగానీ తండ, టీక్య తండ, కేశవా నగర్ కాలనీ, కొత్తూరు, భాగ్య గోపాసముద్రం తండ తదితర గ్రామాల్లో ఉదయం 07.00 గంటల నుండి 11.00 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడుతుందన్నారు. నందిపాడు సబ్ స్టేషన్ కు వచ్చు 33కేవీ లైన్ లో ఉన్న చెట్లు తొలగించుట కొరకు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న నందిపాడు, ఐలపు ర%శీ%, చిల్లాపురం, ట్యాంక్ తండ, కొక్య తండ, మైసమ్మ తండ తది తర గ్రామాలకు కూడా ఉదయం 07.00 గంటల నుండి 11.00 గంటల వరకు కరెంట్ సప్లయ్నిలి పివేయబడుతుందని కావున ఆయా గ్రామాల గృహ, వాణిజ్య, వ్యవసాయ , పరిశ్రమల వినియోగదారులు గమనించి,విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరారు.

## సబ్ డివిజన్ తరపున ఉత్తమ్ విపివోగా బి.హనుమ నాయక్




**నిడమనూరు,మే 14 (ప్రజాజ్యోతి):**మిర్యాలగూడ సబ్ డివిజన్ తరపున ఉత్తమ్ విపివో గ్రామ పోలీస్ ఆఫీసర్ గా .హనుమ నాయక్( -3726)ఎన్నికైనాడు. ఈసందర్భంగా నల్లగొండ జిల్లా నిడమనూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న %దీ%. హనుమ నాయక్ మిర్యాలగూడ సబ్ డివిజన్ తరపున బెస్ట్ విపివో గ్రామ పోలీస్ ఆఫీసర్ గా ఎన్నికైయ్యారు. బుధవారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,మిర్యాలగూడ సబ్ డివిజన్ తరపున బెస్ట్ విపివో గ్రామ పోలీస్ ఆఫీసర్ . హనుమ నాయక్ ను అభినందించి రూ. 3వేలు నగదు రివార్డ్ ని అందజేశారు. తనని బెస్ట్ %పూా% గా గుర్తించినందుకు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి, %ాణూా% మిర్యాలగూడ, హలియ సీఐ, నిడమనూరు ఎస్ఐ పోలీస్ స్టేషన్ స్టాఫ్ ,విపివో వెంకటాపురం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దళిత కుటుంబానికి స్నేహభావంతో ఆర్థిక సహాయం





**మునుగోడు : మే14. ( ప్రజా జ్యోతి )** మునుగోడు మండ పరిధిలోని లదళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య కు ఇటీవల హార్ట్ స్ట్రోక్ చికిత్స చేయించుకొని ఇంటికి చేరుకున్న యాదయ్య గారిని మునుగోడు మండల అధ్యక్షులు పెంబల జానయ్య పరామర్శించి 10000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి గారు జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య సీనియర్ నాయకులు కంభంపాటి నరసింహ మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్ కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఒడిగస్వామి బూత్ అధ్యక్షులు పోల వెంకన్న పెరుమాళ్ళశ్రీరామ్ సందీప్ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

# నేడే పోచంపల్లికి ప్రపంచ సుందరిమణులు రాక

**- పోచంపల్లిలో ఏర్పాట్లు సర్వం సిద్ధం**

**- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం, అధికార యంత్రాంగం**











**భూదాన్ పోచంపల్లి, మే 14 (ప్రజాజ్యోతి)**నేడు సాయంత్రం ప్రపంచ సుందరి మణులు భూదాన్ పోచంపల్లిలోని టూరిజం పార్క్ చేనేత వస్త్ర పరిశ్రమ మ్యూజియంను తిలకించేందుకు పర్యటించనున్న నేపథ్యంలో బుధవారం రోజున ఏర్పాట్లను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆర్ట్ గ్యాలరీ సంచాలకులు డాక్టర్ లక్ష్మి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు డిసిపి ఆకాంక్ష్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆఫ్రికన్ దేశాలకు చెందిన 25 మంది సుందరిమణుల పోటీదారులు రానున్నారు. ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందినందున, ఇక్కడి సంస్కృతి సంప్రదాయాలతో మ్యూజియంను పచ్చదనంతో పూలమొక్కలతో విద్యుత్ అలంకరణతో అందంగా తీర్చిదిద్దరు. ఈ మ్యూజియంలో చూపరులను ఆకర్షించేలా చేనేత వస్త్రాలతో అందమైన ఫోటోలు ఏర్పాటు చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పుణికి పుచ్చుకున్న చేనేత వస్త్ర పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ చురగొంటున్న తరుణంలో భూదాన్ పోచంపల్లి చేనేత పరిశ్రమ ఇకపై మరింతగా విశ్వ వ్యాప్తం కానున్నదని, విశ్వసుందరి మణులను సాదరంగా ఆహ్వానించేందుకు అందుకు తగినట్లుగా మర్యాదలు హుందాగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా కోలాటంతో స్వాగతం అలాగే వివిధ స్టాల్స్ తో ఇక్కత్ ప్రాముఖ్యతను వివరిస్తూ సింగిల్ ఇక్కత్, డబల్ ఇక్కత్ గొప్పతనని తెలియజెప్పేలా వారు కూడా వీక్షించనున్నట్లు తెలిపారు. సంస్కృతి సాంప్రదాయంగా నుదుట తిలకం దిద్ది ఆశ్వీరదించే కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలాగే భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు, చెత్త చెదారం తొలగించి విద్యుత్ కాంతులు ఏర్పాటు చేశారు. సంప్రదాయ సిద్ధమైన ఆర్చీలతో, రంగవల్లులతో, ముగ్గులతో, స్వాగత తోరణాలతో పార్క్ పండుగ వాతావరణం నెలకొంది. చేనేత మగ్గం పనితీరును సుందరీమణులు ప్రత్యక్షంగా వీక్షించేందుకు రెండు మగ్గాలను ఏర్పాటు చేయడం జరిగింది. పోలీస్ శాఖ అధికారులు భద్రత దృష్టిలో ఉంచుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి టూరిజం అధికారి ఉపేందర్ రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి ఏసిపి మధుసూదన్ రెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ఏడి యు వెంకటేశ్వర్లు రాష్ట్ర జిల్లా మండల అధికార యంత్రాంగం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో శ్రీ విద్యాపీట్ పాఠశాల విజయదుందుభి

**నార్కట్ పల్లి మే14(ప్రజా జ్యోతి)** నార్కట్ పల్లి పట్టణంలో శ్రీ విద్యాపీట్ సిబిఎస్ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం నాడు సీబీఎస్ఈ బోర్డు విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో నార్కట్ పల్లి పట్టణానికి చెందిన శ్రీ విద్యాపీట్ సిబిఎస్ ఈ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత విజయ డంకా మోగించారు ఎస్ శ్రీవల్లి (486) మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా వి భరత్ సాయి (478) ద్వితీయ స్థానంలో నిలువగా,కే అశ్విని రెడ్డి,కె రేణు యశోదన్ రెడ్డి లు(470) మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. 92 శాతానికి పైగా మార్కులతో పదిమంది విద్యార్థులు సత్తాను కనపరిచి విజయభేరీ మోగించారు అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల కామినేని యజమాన్యం ప్రిన్సిపల్ సుస్మిత అభినందించారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో విజయాలతో విద్యార్థులు సర్వాంగీన వికాసానికి బంగారు సోపానం వేస్తామని అన్నారు.



